**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

**MANA VAARTHA**

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:49 | volume::1, Issue:49 | సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## 17 నుంచి పోషణ మాసం.. మంత్రి సీతక్క కీలక ఆదేశాలు



మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి సారిస్తూ ప్రభుత్వం పోషణమాసం నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాసం మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మహోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరవేసేలా కార్యచరణ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు లేఖలు పంపారు. పోషణ మాసం మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వారు చురుకుగా పాల్గొనాలని, తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించాలని కోరారు. కుటుంబ ఆరోగ్యానికి పోషకాహారం మొదటి అడుగు అయిన నేపథ్యంలో, ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.పోషణ తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత:పోషణ మిషన్‌లో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా కుటుంబాల్లో పోషకాహారంపై సమగ్ర అవగాహన కలిగించాలన్నదే ఈ కార్యక్ర మ ఉద్దేశమని మంత్రి సీతక్క వివరించారు. వోకల్ ఫర్ లోకల్ అనే నినాదంతో గ్రామీణ స్థాయిలో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించి ఆత్మనిర్భరతను పెంచే కార్యక్రమాలు కూడా ఇందులో భాగంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, “పోషణ తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబంలో ఈ చైతన్యం పెంపొందాలి.ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా చురుకైన పాత్ర వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోషిత, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో ఈ పోషణ మాసం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం...

హైదరాబాద్‌లో భారీ వర్షం.అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు.హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పరిధి వట్టినాగులపల్లిలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షానికి వట్టినాగులపల్లిలో ఓ ఇంటి గోడ కూలింది.ఒకరు మృతిచెందగా, నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో పురాతన ఇళ్లలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో వర్షం భారీ స్థాయిలో కురిసింది. గంటల వ్యవధిలో 12 సెం.మీ వర్షపాతం నమోదైంది.గచ్చిబౌలి, హిమాయత్‌నగర్, వనస్థలిపురం, బోడుప్పల్, పీర్జాదిగూడ, పోచారం, నారపల్లిలో వర్షం. బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, ఎంజే మార్కెట్, బేగం బజార్‌లో వర్షం. ఎల్బీనగర్, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మణికొండ, ముషీరాబాద్, రామ్‌నగర్, తార్నాక, కాచిగూడ, కుషాయిగూడ, కాప్రా, కీసర తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయ్యాయి. దీంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జీహెచ్ఎంసీ, హైడ్రా బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.

## ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులే




ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసేది కమ్యూనిస్టులే అని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పొట్లూరి నాగేశ్వరావు భవన్ లో సీపీఐ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై సురవరం కు నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. నిత్యం ప్రజా జీవితంలో ఉంటూ, ఎలాంటి అవినీతి మచ్చలు లేని నిస్వార్థపరులైన కమ్యూనిస్టులు సురవరం, సీతారాం ఏచూరి, గద్దర్ లాంటి మహోన్నత వ్యక్తులు మరణించినప్పుడు ప్రజలు నీరాజనాలు పలికారని అన్నారు. అలాంటి నాయకుల అడుగు జాడల్లో ప్రతీ కార్యకర్త నడచి ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోయాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి, సాయిలు గౌడ్, ధర్మేంద్ర ఏసు రత్నం, స్వామి, పలువురు సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ ఫ్లోర్ నుంచి దూకేసిన తల్లీకొడుకు..!

## కన్నీరుపెట్టిస్తున్న సూసైడ్ నోట్





నవమాసాలు మోసి కన్న తల్లికి బిడ్డలను పెంచడం భారం కాదు. వారికి రెక్కలు వచ్చి, తమ కాళ్లపై నిలబడేంత వరకు అన్నీ తానై చూసుకుంటుంది.కానీ ఓ వయసు వచ్చాక తల్లిదండ్రుల అవసరం పిల్లలకు తీరిపోయి.. సొంతంగా తమ ప్రయాణం సాగిస్తుంటారు. కానీ ఆ బిడ్డకు మాత్రం వయసు ఎంత వచ్చినా తల్లిపైనే అధారపడ్డాడు. మానసిక, శారీరక సమస్యలతో బాధపడుతున్న కొడుకు కోసం కర్పూరంలా కరిగిపోయింది ఆమె. కానీ ఇతర పిల్లల మాదిరిగా బతకలేక కొడుకు పడుతున్న బాధను చూడలేక, తమ కోసం రెక్కలుముక్కలు చేసుకుంటున్న భర్త కష్టం తాళలేక దారుణ నిర్ణయం తీసుకుంటుంది. మానసిక వికలాంగుడైన కుమారుడితో సహా ఆత్మహత్య చేసుకుని ఈ లోకం వీడింది ఆ తల్లి. ఈ విషాద ఘటన నోయిడాలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.సాక్షి చావ్లా అనే మహిళ భర్త దర్పణ్ చావ్లా, కుమారుడు దక్ష (11) కలిసి గ్రేటర్ నోయిడాలోని ఏస్ సిటీలో ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోంది. భర్త దర్పణ్ చార్టర్డ్ అకౌంటెంట్. కుమారుడు దక్షకు పుట్టినప్పటి నుంచి మానసిక ఎదుగుదల లేదు. ఖరీదైన చికిత్స చేయించినా కుమారుడి పరిస్థితి ఎంతకూ మెరుగుపడకపోవడంతో సాక్షి తీవ్ర మనోవేదనకు గురైంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఆమె, కొడుకు దక్షను తీసుకుని తమ అపార్ట్‌మెంట్ 13వ అంతస్తు నుంచి కుమారుడితో సహా దూకి ఆత్మహత్య చేసుకుంది. సంఘటన సమయంలో భర్త ఇంట్లోనే వేరే గదిలో ఉన్నాడు. వారి అరుపులు విని బాల్కనీలోకి పరుగులు తీసిన దర్పణ్ అప్పటికే తన భార్య కుమారుడితో సహా నేలపై రక్తం మడుగులో పడి ఉండటం చూసి కన్నీరుమున్నీరయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆత్మహత్యకు ముందు సాక్షి రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అందులో మేము ఈ లోకాన్ని విడిచి వెళ్తున్నాము. క్షమించండి. మేము ఇకపై మిమ్మల్ని ఇబ్బంది పెట్టకూడదని అనుకుంటున్నాము. మా కారణంగా మీ జీవితం నాశనం కాకూడదు. మా మరణానికి ఎవరూ బాధ్యులు కాదు. మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్న కుమారుడి వల్ల తీవ్ర వేదనకు గురవుతున్నట్లు సూసైడ్ నోట్‌లో సాక్షి తెలిపింది. తమ కోసం భర్త దర్పణ్ ఎన్నో ఇబ్బందులు పడుతున్నాడని, భర్తను ఇబ్బంది పెట్టలేక ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొంది. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సెంట్రల్ నోయిడా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శక్తి అవస్థి అన్నారు.

## చేవెళ్లలో యోగా గురువుకు వలపు వల..

## రూ. 50 లక్షలు వసూలు..రూ.2 కోట్లు డిమాండ్




ఈజీ మనీ కోసం కొందరు కేటుగాళ్లు ఎంతకైనా తెగిస్తున్నారు. అందుకే నిత్యం మన చుట్టూ ఏం జరుగుతుందో గమనిస్తూ ఉండాలి. ఈ రోజుల్లో ఎవరినీ నమ్మడానికి వీలులేదు.అనారోగ్యం పేరుతో యోగా ఆశ్రమంలో చేరిన ఇద్దరు మహిళలు ఏకంగా యోగా గురువుకే వలపు వల వేశారు.తర్వాత బ్లాక్ మెయిల్ చేసి రూ.2 కోట్లు డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో చివరకు పోలీసులకు అడ్డంగా బుక్కయ్యారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ దామరగిద్ద గ్రామా రెవెన్యూ పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో జరిగింది.అసలేం జరిగిందంటే.. మిట్ట వెంకట రంగారెడ్డి ఫామ్ హౌస్ లో నిరంతరం యోగ సాధనలు జరుగతాయి. నల్గొండ జిల్లాకు చెందిన మణిక్ ప్రభు గురువు ఆధ్వర్యంలో వారానికి ఒకసారి ఈ సెంటర్లో యోగాను నిర్వహిస్తారు. కొన్ని రోజులు క్రితం అనారోగ్య సమస్యల పేరుతో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వచ్చి ఈ యోగ ఆశ్రమంలో చేరారు. తర్వాత యోగా గురువు రంగారెడ్డితో చనువు పెంచుకుని ఆయనతో సన్నిహితంగా ఉన్నపుడు స్పై కెమెరాలతో ఫొటోలు, వీడియోలు తీశారు. తర్వాత యోగా గురువు రంగారెడ్డిని బ్లాక్ మెయిల్ చేసి రూ.50 లక్షల చెక్కులు వసూలు చేశారు. అయితే అంతటితో ఆగని ఈ గ్యాంగ్ మరో రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు రంగారెడ్డి గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఇద్దరు మహిళలతో పాటు స్కెచ్ వేసిన మరో ముగ్గురి నిందితులను అరెస్ట్ చేశారు.హనీ ట్రాప్ కోసం ఇద్దరు యువతులు మంజుల, రజిని నకిలీ ప్రెస్ కార్డ్ సృష్టించి స్పై కెమెరాల కొనుగోలు చేశారని పోలీసులు తెలిపారు. నిందితులు అంతా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉన్నట్లు గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో డబ్బులు సరిపోక హనీ ట్రాప్ కు స్కెచ్ వేశారని చెప్పారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన గోల్కొండ పోలీసులు.

## నేపాల్‌లో మళ్లీ నిరసనలు..!



నేపాల్‌లో నిరసనలు శాంతించాయని అనుకునే లోపే మళ్లీ నిరసనలు మొదలయ్యాయి. నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా సుశీలా కార్కి బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.ఇప్పటికే ఆమె పలు నిర్ణయాలు కూడా తీసుకున్నారు. వాటిల్లో జనరల్-జి నిరసనలో మరణించిన యువకుల కుటుంబాలకు నష్టపరిహారం, వారందరికీ అమరవీరుల హోదా ఇవ్వడం వంటివి ఉన్నాయి. అయినా ఈ కొత్త నిరసనలకు కారణాలు ఏంటి, నేపాలీలు ఎందుకు ఈ నిరసనలు చేస్తున్నారు అనేది ఈ స్టోరీలో తెలుసుందాం..సంతోష పెట్టని ప్రధాని నిర్ణయాలు.నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కార్కి అల్లర్లలో మరణించిన ఒక్కొక్కరికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఇది మాత్రమే కాకుండా మరణించిన వారందరికీ అమరవీరుల హోదా ఇవ్వడానికి కూడా ఆమె అంగీకరించారు. అయితే తాత్కాలిక ప్రధాని నిర్ణయాలతో జనరల్-జి నిరసనకారుల కుటుంబాలు సంతోషంగా లేవు. దీంతో వాళ్లు ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నాకు దిగారు. ఉత్తర్వులు జారీ అయ్యే వరకు తాము ఇక్కడి నుంచి వెళ్లబోవడం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికీ నేపాలీలలో కోపం పోలేదని, ప్రభుత్వం నిరసనకారులపై మంచి నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్



తెలంగాణ రాష్ట్రంలో నేటి నుంచి ఉన్నత విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్ అసోసియేషన్ వెల్లడించింది.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపునిచ్చింది.డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, నర్సింగ్ సహా అన్ని కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చింది. టెన్త్ తర్వాత ఉన్న అన్ని కళాశాలల విద్యార్థుల తరగతులకు రావొద్దని పేర్కొంది. అదే సమయంలో రేపటి నుంచి జరగాల్సిన పరీక్షలను సైతం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా పరీక్షలను వాయిదా వేయాలని వర్సిటీలను కోరినట్లు తెలిపింది. విద్యార్థులు రేపటి నుంచి కళాశాలకు రావొద్దని, వాటికి తాళాలు వేస్తున్నట్లు స్పష్టం చేసింది.ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్.. 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయనుంది. 20 రోజుల క్రితమే కాలేజీల బంద్‌పై సీఎస్‌కు నోటీస్ ఇచ్చామని, కనీసం 21లోగా రూ. 1800 కోట్ల బకాయిలు చెల్లించాలని పేర్కొంది. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, అక్టోబర్ 31వ తేదీ నాటికి రెండో విడత బకాయిలు చెల్లించాలని ప్రధానంగా డిమాండ్ చేసింది. ఇక డిసెంబర్ 31వ తేదీ నాటికి మొత్తం బకాయిలు చెల్లించాల్సిందేనని తమ డిమాండ్‌లో పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రతీ ఏడాది మార్చి 30లోగా చెల్లించేలా జీవో ఇవ్వాలని అసోసియేషన్ పేర్కొంది.

## శ్రీనగర్ లో అటవీ అమరవీరుల దినోత్సవం లో పాల్గొన్న పవన్ కుమార్



**గజ్వేల్ సెప్టెంబర్ 14 మన వార్త ప్రతినిధి** అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ లో ఆల్ ఇండియా ఫారెస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఫారెస్ట్ ఆఫీసర్, ఆల్ ఇండియా ఫారెస్ట్ అసోసియేషన్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పవన్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21 అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా ఫారెస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మోజమ్ అలీ ఖాన్, ఫారెస్ట్ అధికారులతో కలిసి పాల్గొనడం జరిగిందని ప్రజల కోసం నిరంతరం పాటుపడుతూ అసువులు బాసిన అటవీ అమరవీరులకు, ఘన నివాళి అర్పించడం జరిగిందని దాదాపు 20 రాష్ట్రాల నుండి వచ్చిన ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు అని అలాగే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో పనిచేసే వారికి ప్రభుత్వాలు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని దేశంలో ఒకే వేతనం అమలు చేసే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని ఫారెస్ట్ ఆఫీసర్స్ డిమాండ్స్ అమలు కోసం త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు కోసం చర్చలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జాకీరుద్దీన్, ఫారూఖ్ అలీ,అజమ్ హుస్సేన్,అటవీ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే



**మన వార్త సెప్టెంబర్ 14 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికోత్సవం సందర్భంగా మోతే మండల పరిధిలోని బుర్కచర్ల, సిరికొండ, విబలాపురం, నాగయ్య గూడెం గ్రామాలలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూపాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ..నైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థనన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినరాని అన్నారు.మీర్ ఉస్మాన్ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థనంలోని ప్రజలపైవేధింపులు,మహిళలను చిత్ర హింసలకు గురి చేశారాని అన్నారు.నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినరాని అన్నారు.ఉర్దూ భాషాను ప్రజలపై బలవంతంగా రుద్దలానే ప్రయత్నలకు వ్యతిరేకంగా పోరాడినరని అన్నారు.వెట్టిచాకిరీ తో ప్రజలను దోచుకునే వరని అన్నారు.రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని అన్నారు.భారత సైన్యాలు నిజాం రాజును లొంగదిసుకున్నారని, తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని అన్నారు. చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని అన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినరాని అన్నారు.రైతుల పంటలకు కజేయాలనే నైజాం నవాబ్ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు విరోచతంగా పోరాడినరాని అన్నారు.దొడ్డి కొమురయ్య అమరత్వంతో హైదరాబాద్ సంస్థణంలో ప్రజలు సాయుధ పోరాటాన్ని ఉదృతం చేసినరాని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధా పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిందని అన్నారు.4000 మంది ప్రాణాలు కోల్పోయినరాని అన్నారు.3000ల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెట్టిచ్చాకిరికి వ్యతిరేకంగా పోరాడి నరని అన్నారు. వడ్డీ రేట్లు తగ్గించారాని, అడవులపై గిరిజనులకు పూర్తి హక్కులు వచ్చినాయని అన్నారు.రజాకార్ల ఆగడలను అడ్డుకునేందుకు ప్రజలు పోరాటాలలోకి వచ్చారని అన్నారు.తెలంగాణ సాయుదా పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినరాని అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఏనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాల్గొనలేదని అన్నారు.కానీ నేడు తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, నాగం మల్లయ్య, చెరుకు శ్రీను, కొండ రాములు, డివైఎఫ్ఐ మోతే మండల కార్యదర్శి వెలుగు మధు, నాయకులు కాంపాటి జానయ్య, బోడ పట్లహుస్సేన్, ములకలపల్లి నరసయ్య, పల్లె మరియమ్మ, వాడగల సామ్రాజ్యం, మక్కా అచ్చయ్య, ధరావత్ రామ్మూర్తి, వాడగల రామచంద్రు, మేకర బోయిన వెంకన్న, చేజర్ల కనకయ్య, ములకలపల్లి పాపులు, ఇరుగు మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ యువనేత నవీన్ యాదవ్ కి ఇవ్వాలి



**మన వార్త సెప్టెంబర్ 14 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** జూబ్లీహిల్స్ జరగబోయే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున యువ నేత వల్లాల నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ కు చెందిన నవీన్ యాదవ్ గత 20 సంవత్సరాలుగా నవనిర్మాన్ అనే స్వచ్ఛంద సంస్థ పేరుతో ఎంతోమంది పేదలకు సహాయం చేశారని అలాగే పేద విద్యార్థులకు కోచింగ్ ఇప్పించి ఎంతోమంది గవర్నమెంట్ ఉద్యోగాలకు ఎంపికయ్యాలా చేశారని అన్నారు.నవీన్ యాదవ్ లాంటి నాయకుడు ఎమ్మెల్యే అయితే ఎంతోమంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.గత ఎన్నికలలో కూడా స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే చేజారిందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం బీసీల తరఫున నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ టికెట్టు ఇవ్వాలని అన్నారు.

## జగన్నాధపురం లో తెలంగాణ సాయుధ రైతంగా పోరాటా అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయండి



**మన వార్త సెప్టెంబర్ 14 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణ వ్యాప్తంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.ఆదివారం మునగాల మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ..మునగాల పరగణ ప్రాంతం జమిందార్ ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో మట్టి మనసుల యదను తట్టి ఎట్టి బ్రతుకులను విముక్తి గాయించిన అమరవీరుల ను యాది చేసుకుంటూ ఈనెల 16న జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల 76వ వారోత్సవాల సభను జయప్రదం చేయాలని ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరవుతున్నారు. ఈ వారోత్సవాల సభ సందర్భంగా మండల కమిటీ సభ్యులు పార్టీ శాఖ కార్య దర్శులు పార్టీ సభ్యులు హాజరుకావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వీరబోయిన వెంకన్న, బోళ్లకృష్ణారెడ్డి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ నగర్లో 'మన బస్తి బాట' 4వ రోజు కార్యక్రమం విజయవంతం



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)** 106వ డివిజన్ ప్రజల సమస్యాలను వీధి వీధిగా అవగాహన చేసుకున్న రవి యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ నెహ్రూ నగర్లో ఆదివారం “మన బస్తి బాట” 4వ రోజు కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే నెహ్రూ నగర్ చేరుకుని, వీధి వీధిగా, ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యాలను నేరుగా విన్నారు ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు తాగునీటి సమస్య: నీటి సరఫరా సమయం నిర్ణయించబడకపోవడం, 4–5 రోజులకు ఒకసారి మాత్రమే నీరు రావడం, అన్ని ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యలు తీవ్రమైన స్థితిలో ఉన్నాయి, డ్రైనేజ్ పైపుల కింద పైపులు పూర్తిగా దెబ్బతిన్నాయి. డ్రైనేజ్ పైపుల పైన కొత్త రోడ్డు నిర్మాణం జరిగింది , దీని వలన రోడ్డు అంతటా నీరు ప్రవహిస్తోంది. అందువలన టెంపుల్, మసీదు మరియు చర్చికి ,స్కూల్ కి వెళ్తున్న పిల్లలు మరియు ప్రజలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు, విద్యుత్ స్తంభాలపై దీపాల లోపం, రోడ్లపై నిరంతరం మన్జిరా నీరు ప్రవహించడం, పాఠశాలకు వెళ్లే చిన్నపిల్లలకు నడక సమస్య, అశుభ్రత వల్ల దోమలు మరియు ఆరోగ్య సమస్యలు, ప్రాథమిక మౌలిక సదుపాయాల పూర్తిగా లేకపోవడం అని విన్నవించుకున్నారు స్థానిక కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. ప్రజల అవసరాల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. అని ప్రజలు తమ నిరాశను వ్యక్తం చేశారు నెహ్రూ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను చూసి రవి యాదవ్ చాలా బాధపడ్డారు.స్థానిక నాయకులు ప్రజల అవసరాల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యం చాలా విచారకరం. ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను. ప్రతి సమస్యకు పరిష్కారం కనుగొనే వరకు నేను నిరంతరం పని చేస్తాను అని రవి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, వెంకట చారీ, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, జంగయ్య, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, కృష్ణ, నర్సింహా, మొహమ్మద్, దివ్య, నిరూప, నాగమణి, అనిత, తదితరులుహాపాలుగోన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు



**గంభీరావుపేట సెప్టెంబర్ 14 మనవార్త ప్రతినిధి** గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం మిగిలిపోయిన సీట్లకు దోస్త్ ద్వారా స్పాట్ ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 15,16 తేదీలలో విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అప్లికేషన్లు సమర్పించవచ్చు. జీవో, రిజర్వేషన్ల ఆధారంగా ప్రవేశాలు ఉంటాయి. స్థానిక, స్థానికేతర విద్యార్థులు అర్హులు.అయితే స్పాట్ అడ్మిషన్ పొందిన వారికి ఫీజు రియింబర్స్మెంట్ స్కాలర్ షిప్ వర్తించవు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్ లతో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కో ఆర్డినేటర్ వి.కవిత ను సంప్రదించగలరు.9492556586

## డా. బి.ఆర్. అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కత్తి బాలకృష్ణ నియామకం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 14 (మనవార్త ప్రతినిధి):** డా. బి.ఆర్. అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కత్తి బాలకృష్ణ నియమితులైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకం ద్వారా జిల్లాలో సమానత్వం, సామాజిక న్యాయం బాట మరింత బలపడుతుందని సమితి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.చిన్న వయసులోనే సేవా మార్గంలో అడుగుపెట్టిన బాలకృష్ణ, సేవే ధర్మం సేవే లక్ష్యం అన్న తత్వంతో ముందుకు సాగారూఎటీ జె.యం.యు, జిల్లా ఉపాధ్యక్షుడిగా మరియు ఎమ్మార్పీఎస్ వంటి సంఘాల్లో చురుకైన పాత్ర పోషించి, అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా నాయకుడిగా నిలిచారు.తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది. తన పాటలతో ఉద్యమకారుల గుండెల్లో అగ్ని రగిలించి, మాటలతో ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమానికి ఊపిరి పోశారు. పల్లె పల్లెలో పాడిన పదాలు ప్రజల్లో ధైర్యం, నమ్మకం నింపి తెలంగాణ సాధనలో శక్తిగా నిలిచాయి.ఉద్యమం వరకే కాకుండా విద్యార్థుల సహాయం, పేదల కోసం ఆహార పంపిణీ,గ్రామీణసమస్యలపరిష్కారానికి కృషి చేస్తూ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండారు. సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచి, వారి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేశారు.ఈ నియామకం పట్ల రాష్ట్ర, జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ “బాలకృష్ణ అంబేద్కర్ ఆలోచనలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లగల శక్తివంతమైన నాయకుడు. ఆయన నాయకత్వంలో సమితి కార్యకలాపాలు జిల్లాలో కొత్త చరిత్ర సృష్టిస్తాయి” అని విశ్వాసం వ్యక్తం చేశారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



**–అవార్డులు సన్మానాలు బాధ్యతలను పెంచుతాయి...**

**–ప్రభుత్వ బడుల బలోపేతానికి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి......**

**–ఎండి. నలీం షరీఫ్ కోదాడ మండల విద్యాధికారి...**

**మన వార్త సెప్టెంబర్ 14 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం జడ్పీహెచ్ఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ముక్కామల జానకిరామ్, డాక్టర్ పెండం కృష్ణ కుమార్ ఫౌండేషన్ వారి జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత బడుగుల సైదులు ను శాలువా పూలమాలలతో సన్మానించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడారు.. పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు ఉన్నతికి ఉపాధ్యాయుల చేసిన కృషిని కొనియాడి నారు.అవార్డులు సన్మానాలు మరింతగా ఉపాధ్యాయుల బాధ్యతలు పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ వాకర్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ...



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 14 (వాన వార్త ప్రతినిధి)** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి శ్రీమతి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు శ్రీ బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ గారు త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు

# హాలో మాదిగ ఛలో సిరిసిల్ల...



**గంభీరావుపేట సెప్టెంబర్ 14 మనవార్త ప్రతినిధి..**

మంగళవారం తేది 16-09-2025 రోజున మాదిగల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం,ఆత్మీయ సన్మాన మహోత్సవ సభ జరుగుతుంది ఈ కార్యక్రమం కు మాదిగ జాతి ముద్దు బిడ్డలు యస్ సి /యస్ టి /మైనారిటీ /వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరీంనగర్, మానకొండూర్ శాసనసభ్యులు కావ్వంపల్లి సత్యనారాయణ , మాదిగ జాతి శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు వేముల వీరేశం మందుల సామెల్ కాలే యాదయ్య కోనింట్ మాణిక్ రావ్ విజేయుడు తో పాటు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం సార్,ఈ కార్యక్రమం కు అతిథులు గా ఆది శ్రీనివాస్ శాసనసభ్యులు వేములవాడ ప్రభుత్వ విప్ మరియు ఆత్మీయ అతిథి కె కె మహేందర్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి విచ్చేస్తున్నారు కావున ఈ కార్యక్రమాన్ని విజవంతం చెయ్యడానికి మాదిగల ఐక్య వేదిక నాయకులు కత్తెర దేవదాస్ అంకని భాను లక్ష్మి నారాయణ వెంకట్రాములు గంభీరావుపేట మండల కేంద్రానికి విచ్చేసి ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చెయ్యాలని తెలుపడం జరిగింది, ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, ఎం ఆర్ పి ఎస్.మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి,ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ , మాట్లాడుతూ మొదటి సారి మన జాతి ప్రజా ప్రతినిధుల సన్మాన సభ కావున గంభీరావుపేట మండలం లోని అన్ని గ్రామాల ఎమ్మార్ పీఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు భారీ ఎత్తున జన సమీకరణ చేసి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసి జాతి ఐక్యతను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గ్యార శంకర్,గొల్లపల్లి స్వామి, గొల్లపల్లి తిరుపతి, శనిగరపు శ్యామ్, శనిగరపు ఉదయ్, ఇరిగి సాగర్, రాఘవరాపురం రాము,తదితరులు పాల్గొన్నారు

# పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**-పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూతనందిస్తుందని...**

**-ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి...**

**మన వార్త సెప్టెంబర్ 14 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)**

రాష్ట్రంలోని నిరుపేదలకు పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్నామని,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 267 (87 లక్షల 78,500) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని మరణించిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు..రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.వైద్యం కోసం ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు కోదాడ నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 14 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఆదివారం మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనంతగిరి వినయ్‌కుమార్ సోదరి శ్రీవాణి శ్రీనివాస్ దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,పోచమ్మ దేవస్థానం చైర్మన్ కోలాపురి,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,మానకొండూర్ నియోజకవర్గ ప్రతినిధి పసుల వెంకటి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తట్ల వీరేశం,మచ్చ రాజేశం,సురేందర్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షుడు జమాల్,ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం,మాజీ ఎంపిటిసి కరుణాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గొడుగు నర్సయ్య,బడుగు లింగం,బద్దం ఎల్లారెడ్డి,మతిరెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# సంఘాన్ని బలోపేతం చేస్తా...



**-దివ్యాంగుల మండల అధ్యక్షుడు గోపాల్...**

**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 14(మన వార్తా ప్రతినిధి)**

చిన్న శంకరం పేట మండల కేంద్రంలో దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు ఆదివారం మండల సముదాయం ముందు నిర్వహించారు. దివ్యాంగుల సమస్యలు పట్ల, చేసిన కృషిని చర్చించి, ప్రత్యేక కార్యాచరణ కమిటీ ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. నూతన దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడిగా రెడ్డి గోపాల్ నియమాకమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మురళీ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు, లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దివ్యాంగుల పెన్షన్, వృద్ధుల, వితంతుల,చేనేత,బీడీ కార్మీకులలు, ఒంటరి మహిళా, పెన్షన్లను వెంటనే పెంచాలని వారు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ను ముట్టడిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు సత్యనారాయణ గౌడ్, రమేష్, దత్తు, తుమ్మ శంకర్, స్వరూప, విట్టల్ ,చిప్పకృష్ణ, రమేష్, జగ్గారి నర్సింలు, సాన గోపిక, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...




**మేడ్చల్ మల్కాజ్గిరి, సెప్టెంబర్ 14 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గంలో మతసౌహార్ద వాతావరణంలో మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో బిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.శాలువాలతో సత్కారం శుభాకాంక్షలు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని బిఆర్ఎస్ నాయకులు, ముస్లిం పెద్దలు ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, “మిలాద్ ఉన్ నబి మహోత్సవం మతసౌహార్దానికి ప్రతీక. సమాజంలోని ప్రతి ఒక్కరితో కలసి సోదర భావంతో ముందుకు సాగాలి. మన దేశం అభివృద్ధి చెందాలంటే ఐక్యత, సామరస్యమే ప్రధాన బలంగా మారాలి అని అన్నారు. అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ వేడుకలో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. సాధారణ ప్రజలతో కలసి భోజనం చేసి, వారితో ఆప్యాయంగా మమేకమయ్యారు.



ఇది అక్కడి ప్రజల్లో విశేష ఆనందాన్ని కలిగించింది. ప్రముఖుల హాజరు కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, ఆల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, జేఏసీ సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.భారీగా హాజరైన ప్రజలు మిలాద్ ఉన్ నబి వేడుకకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై కలసి పాల్గొనడం ద్వారా ఈ వేడుక విశేషంగా మారింది.ఐక్యతకు ప్రతీక కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానికులు మాట్లాడుతూ, “మిలాద్ ఉన్ నబి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపై కలవడం సామరస్యానికి ప్రతీక. ప్రజలతో కలసి పండుగలో భాగస్వామ్యమైన ఎమ్మెల్యే ఆత్మీయత మరింత ప్రేరణ కలిగించింది అని అభిప్రాయపడ్డారు.

# టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కు ఘన సన్మానం



**పెబ్బేర్.సెప్టెంబర్14(మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు ఉమ్మడి మండలాలలో 37 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న ఎన్.శ్రీనివాసులు,1988 సంవత్సరంలో తన పాత్రికేయ వృత్తి ఎంచుకొని,ఉదయించే సూర్యుడిలా “ఉదయం” పేపర్ లో కలమే ఆయుధంగా ప్రయాణం మొదలు పెట్టి.ఆంధ్ర “ప్రభ”లో ప్రబోధించే పాత్రికేయుడిగా కాంతిని వెలిగించి.వాస్తవాలను వ్రాసే వార్త శీనన్నగా విరాజిల్లి.రాష్ట్ర ఆత్మగౌరవ పత్రిక లో అందరిని ఆప్యాయంగా పలకరించే నమస్తే శీనన్నగా నడుస్తూ.శ్వాస ఉన్నంతవరకు ‘కలం’ వదిలిపెట్టని విక్రమార్కుడిలా.నాడు వార్తాశీనన్నగా..మనేడు నమస్తేశీనన్నగా.యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ఉంటూ..అందరి మనోభావాలను గౌరవిస్తూ. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా.మా వెన్నంటూ ఉంటూ-పాత్రికేయ విలువలను కాపాడుతూ.సలహాలు సూచనలు ఇస్తూ కలంతో ప్రజలు గళం విప్పేలా కథనాలు ఎన్నో రాస్తూ పాత్రికేయ వృత్తికే.జీవితం అంకితం చేసిన మా 37 సంవత్సరాల సీనియర్ పాత్రికేయులు “వార్తా-శీనన్న”కు టియుడబ్ల్యూజె ఐజేయు కు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా పెబ్బేర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన సభకు టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందున నారాయణదాస్. శ్రీనివాసులు కు రాష్ట్ర కమిటీ,జిల్లా అధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, సీనియర్ పాత్రికేయులు బాలస్వామి, ప్రశాంత్, జిల్లా కోశాధికారి మన్యం, నియోజకవర్గ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పి.బాలారాజు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్,ప్రధాన కార్యదర్శి పరశురాం, ఉపాధ్యక్షులు పూజారి గోపి,ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా మెమెంట్ తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని, జర్నలిస్టుల సమస్యలకు ముందుండి పోరాడుతానని, దేశంలోనే పెద్ద యూనియన్ లో సభ్యులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్, శ్రీరంగాపూర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఒప్పుకున్న సమస్యల పై సర్క్యులర్ లు జారీ చేయనందున స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించాం




**-కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ సమావేశాల్లో ఎఐటియుసి పాల్గొనదు....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)**

సమస్యల పరిష్కారం లో యాజమాన్యం మొండికేస్తే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె కు పిలుపు నిస్తాం.ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐటీయూసీ నాయకత్వం స్పష్టీకరణ.సింగరేణి లో యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో ఒప్పుకున్న కార్మికుల సమస్యలపై ఇంత వరకు వాటి అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయలేదని, వాటిని పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొనబోమని శుక్రవారం ది.12.09.2025 న హైదరాబాద్ లో యాజమాన్యం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మరియు సెంట్రల్ ఆర్గనైసింగ్ సెక్రెటరీ జి. వీరస్వామి పేర్కొన్నారు. నేడు శేషగిరి భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం కు లేఖలు రాయడం జరిగిందని, వాటి పై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ పా స్థాయి, ఒక సారి సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై పనిగట్టుకొని అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా సర్కారు సంఘం ఐఎన్టీయుసి సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారుల ను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియుసి ని బద్నాం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యం పై ఐఎన్టీయుసి నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్ల విజిలెన్స్ కేసులతో పాటు తదతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల కు తప్పుడు సంకేతాలు ఇచ్చి ఆందోళన కు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి లో ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కార్మికుల అండతో పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులు సాధించే దమ్ము, ధైర్యం ఒక్క ఏఐటియుసి కి ఉందని ఆయన పేర్కొన్నారు. వెంటనే మొత్తం లాభాల్ని ప్రకటించి వాటిపై కార్మికులకు 35 లాభాల వాటా చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని ఏఐటియుసి సమ్మె కు పిలుపునిస్తుందని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు బ్రాంచ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, కొత్తగూడెం బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గట్టయ్య, కార్పొరేట్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సామల రాము, వైస్ ప్రెసిడెంట్ కే డబ్ల్యూ క్రిస్టఫర్, ఆఫీస్ బేరర్స్ నాగయ్య, ఎస్.కె హ్యూమయుమ్, సందేబోయిన శీను, బండారి మల్లయ్య పిట్ సెక్రటరీస్ అనంతలక్ష్మి జె రమేష్ రామ్ శంకర్ నరేష్ రాజేశ్వరరావు వేమన చారి సత్యనారాయణ బ్రహ్మాచారి నరసింహ శ్యామ్ కుమార్ పల్నాటి ప్రశాంత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగులు




**వేములవాడ సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)**


-వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం సులభ దర్శనం..
- మెరుగైన వసతులు ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక తో కృషి...
-మొదటి దశలో 111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు...
-35.25 కోట్లతో అన్నదానసత్ర భవనం. నిర్మాణ పనులు ప్రారంభం...
-సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు...
-2027 నాటికి ఆలయ అన్ని దశల పనులు పూర్తి చేయడమే లక్ష్యం...
-వేములవాడలో తీరనున్న ట్రాఫిక్ సమస్య ,భక్తులకు అందుబాటులోకి రానున్న అన్ని వసతులు...

రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది. వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.**మార్గం.. సుగమం..**వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు వి.టి.డి.ఏ. వైస్ చైర్మన్ & కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవ తో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.**ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు** మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కల్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ, కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.**ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా..**రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.**కొత్త నిర్మాణాలకు..**వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద ?150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, ?3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.**భీమేశ్వర ఆలయంలో పనులు..**శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కల్యాణ మండపం, హోమ, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి. **రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి** వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు. కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీ.సీ ఫ్లోరింగ్, షెడ్లు నిర్మింపజేశారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేయించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది. **ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ**వేములవాడ ఆలయ అభివృద్ధి పై మంతులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, వీ టీ డీ ఏ వైస్ చైర్మెన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం, శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది.












# కాంట్రాక్టర్ గడువు ముగిసిన కాలయాపన చేస్తున్న అధికారులు




**-ఇంతకు మా రోడ్డు అయ్యేనా అంటున్న ప్రజలు "కనికరించని అధికారులు"...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 14:మన వార్త ప్రతినిధి**

మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి నుండి వెంకటాపూర్ ప్రధాన రహదారి గుంతల మయంగా తయారయ్యింది, దాదాపు 12 సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోని రహదారి కాంట్రాక్టర్ గడువు ముగిసిన పట్టించుకోని అధికారులు ఇప్పటికీ శిలపాలకం వేసి రెండు సంవత్సరాలు పూర్తయిన పట్టించుకునే వారే లేర అంటున్న ప్రజలు ఈ రహదారిలో నిత్యం వేలాదిమంది ప్రజలు ప్రయాణిస్తువుంటారు, మరియు కనకమామిడి రెవెన్యూలో గల బ్రౌన్ టౌన్ రిసార్ట్స్ కు వందలాది వాహనాలు రాకపోకలు ఈ ప్రధాన రహదారి నుండి ప్రయాణం సాగిస్తున్నారు.ఎప్పుడు ఎక్కడ గుంతల పడి ప్రమాదం జరుగుతదో అని ప్రజలు, వాహనదారులు భయపడుతున్నారు. పలుమార్లు కనకమామిడి చెందిన స్థానిక నాయకులు డోజర్ సహాయంతో ఈ ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేసినప్పటికీ నిత్యం వాహనాల రద్దీ కారణంగా రోడ్డు అధ్వానంగా తయారవుతున్నది. ఇంకా స్వాగత్ రిసార్ట్ కూడా నిర్మాణ దశలో ఉన్నది. నిర్మాణం పూర్తి అయితే వాహనాల రాకపోకలు ఎక్కువవుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోని రహదారి ని నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు....


# ఇల్లంతకుంట మండలంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నిక...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్,అన్ని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ ఎన్నికల్లో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన నాగసముద్రాల బాలకృష్ణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.వారితో పాటు గౌరవాధ్యక్షులుగా మామిడి సంజీవ్,కూనబోయిన బాలరాజు,కోహెడ భాస్కర్,కొండ్ల వెంకట్ రెడ్డి ఎన్నుకోబడ్డారు.కమిటీ సభ్యులుగా అన్ని యువజన సంఘాల సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంలో కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ,గత 28 సంవత్సరాలుగా ఐక్యతతో అందరి ఏకాభిప్రాయంతో ఎన్నికలకు సహకరిస్తున్న గ్రామంలో అన్ని యువజన సంఘాల సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా గ్రామస్థులు,యువజన సంఘాల సహాయ సహకారాలతో రాబోయే దేవి నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల కమిటీ సభ్యులతో పాటు,అన్ని యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వికలాంగుల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా లీగ్ టోర్నమెంట్



**గజ్వేల్ సెప్టెంబర్ 14 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫర్ ద డిసేబుల్డ్ ఆధ్వర్యంలో జిల్లా లీగ్ టోర్నమెంట్ గజ్వేల్ లో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫర్ ద డిజెబుల్డ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేందర్ గౌడ్ ప్రారంభ మ్యాచ్ నిజామాబాద్ మరియు సిద్దిపేట జట్ల మధ్య పోరును ఆరంభించారు.అనంతరం వారు మాట్లాడుతు తెలంగాణ లో వికలాంగుల క్రీడాకారులు కనీసం ఒకరు లేదా ఇద్దరు క్రికెట్ క్రీడాకారులు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దడమే తమ దృష్టి అని తెలిపారు. అలాగే, ఏవైనా క్రికెట్ సంబంధిత సహాయం అవసరమైతే నేరుగా తనను సంప్రదించాలని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.క్రికెట్ టోర్నీ కి స్థానిక నేతలు సహకారం అందించారు. అని రాష్ట్ర నాయకుడు ఆర్. ప్రశాంత్, గౌరి శంకర్, దయానంద్ రెడ్డి, ఎం. హరిచంద్ర ప్రసాద్ గణనీయమైన మద్దతు తెలిపారు.అని అన్నారు .ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చంద్రభాన్ గిర్ అందరి సహకారం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలకు నిలయంగా మారిన జగదేవపూర్ రోడ్ చౌరస్తా



**-రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని బిఆర్ఎస్ ధర్నా...**
**-అక్రమ అరెస్టులను అడ్డుకోలేరు..ఉద్యమాన్ని ఆపలేరు...**
**-ప్రజల ఓట్లు తప్ప ప్రాణాలు ప్రభుత్వానికి అవసరం లేదా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి** బిఆర్ఎస్ పార్టీ పట్టణ , మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జగదేపూర్ చౌరస్తా హన్మపురం రైల్వే బ్రిడ్జ్ రోడ్డు పూర్తిగా పడై రోజు వాహనదారులు కింద పడి గాయాల పాలవుతు ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారు. ఈ రోడ్డులో గత నెల రోజుల నుండి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ముగ్గురు మనుషులు ప్రాణాలను కోల్పోయారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు జగదేవ పూర్ రోడ్డులో ఎలాంటి మరమ్మత్తులు చేయించాలేక పోవడంతో నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భువనగిరి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్డుపై బైఠాయించి ప్రశాంతమైన వాతావరణంలో ధర్నాను నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా ఈ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే , ప్రభుత్వ అధికారులు పట్టించుకోని వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని..మరలా ఈ రోడ్డులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలని కోరుతూ ధర్నా నిర్వహిస్తూ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్ కి తరలించడం సిగ్గుమాలిన చర్య అని..ప్రజల ప్రాణాలను కాపాడవలసిన అధికార పార్టీ నాయకులు అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రజల కోసం ఎలాంటి ఉద్యమాలకైనా భయపడేది లేదని 4 రోజుల్లోపు రోడ్డు మరమ్మతు పనులను మొదలు పెట్టాలని లేనియెడల భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ , మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


# దుఃఖ సమయంలో తోడుగా నిలిచిన స్థానిక నాయకులు...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 14 (మన వార్తా ప్రతినిధి):**

ఇల్లంతకుంట గ్రామానికి చెందిన బుర్ల బలరాం కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు.ఈ దుఃఖ సమయంలో,ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ కునబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు మరియు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి రాజు కుటుంబానికి తోడుగా నిలిచి 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తాడూరి రాజేశం,సామల బాబు,ఎరవెల్లి ఇసాక్,బూర్ల అంబదాస్,రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాలసర్ప దేవాలయంలో రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల 21 ఆదివారం అమావాస్య సందర్భంగా కాలసర్ప దేవాలయం లో సామూహిక రాహుకేతు దోష నివారణ సర్ప దోష నివారణ పూజలు జరుపబడుచున్నవి. నివారణ దోష పూజా కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమావాస్య రావడం చాలా విశేష ఫలితాన్ని ఇస్తుంది. అమావాస్య సందర్భంగా మీ యొక్క జాతకరీత్యా వివాహం , సంతానం , వ్యాపారం , విద్యా ఉద్యోగమనందు అభివృద్ధి , దృష్టి దోష , ప్రయోగదోష , రాహు కేతువులకు సంబంధించిన దోషాలు నాగ దోషాలు , కుజ దోషాల వంటివి అనేక సమస్యలకు ఈ ఆదివారం అమావాస్య రోజున పూజలు , విశేష హోమాలు , మానసా దేవికి సంబంధించిన కుంకుమార్చనల వంటి కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ పూజలో పాల్గొన్న భక్తులు ముందుగా మీ యొక్క గోత్ర నామాలను తెలియపరచి పూజలో పాల్గొనగలరని ఆలయ పూజారి ఫోన్ నెంబర్ 9010 892 893 కు సంప్రదించగలరని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త గడ్డమీది సత్యనారాయణ తెలిపారు.

# కరాటే లో వాణినికేతన్ విద్యార్థుల ప్రతిభ..




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్ విద్యార్థులు కరాటే లో ప్రతిభ కనబరిచారు.కరీంనగర్ లో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా కరాటే చాంపియన్షిప్ 2025 లో పలువురు విద్యార్థులు మెడల్స్ సాధించారు.ఏనుగుల సుశాంత్ గోల్డ్ మెడల్ సాధించగా,చెలిమిల రక్షిత,చొప్పరి విగ్నేశ్వర్,సావన పెల్లి ప్రహల్యలు సిల్వర్ మెడల్స్ సాధించారు.చొప్పరి హర్షిత,నల్గొండ అక్షర,చొప్పరి శ్రీజై లు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.కుమిటే విభాగంలో విగ్నేశ్వర్ సిల్వర్ మెడల్ అందుకున్నాడు.కరాటే లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీ నిధి,కరాటే మాస్టర్ శరత్ లతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# శాస్త్రీయ దృక్పథం పెంపుదలతోనే సమాజాభివృద్ధి...



**-ఆచార్య మల్లికార్జున రెడ్డి...**

**హానుమకొండ సెప్టెంబర్ 14(మనవార్త ప్రతినిధి):**జన విజ్ఞాన వేదిక హానుమకొండ జిల్లా కమిటీ ఐదవ వార్షిక సదస్సు సుబేదారిలోని యూనివర్సిటీ న్యాయ కళాశాలలో కాజీపేట పురుషోత్తం అధ్యక్షతన ఆదివారము నాడు నిర్వహించబడింది.ప్రారంభ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూనిట్ కోఆర్డినేటర్ ఆచార్య మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం ద్వారా మూఢనమ్మకాలు తగ్గించి సమాజాన్ని ప్రగతి పదంలో నడపవచ్చని అన్నారు.సహజ వనరుల శాస్త్రీయ వినియోగంతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.ఏ ప్రాంతంలోనైనా నీటి కొరతను అధిగమించేందుకు వర్షపునీటి సమరక్షణ ఇంకుడు గుంతల ఏర్పాటు,చెక్ డాంల నిర్మాణం అవసరమని చెరువుల మధ్య అనుసంధాన వ్యవస్థను ఏర్పరిచి భూగర్భ జలాల స్థాయిని పెంచి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడవచ్చని అన్నారు.ప్లీనరీ సెషన్ లో కీలక ఉపన్యాసం చేసిన అర్థశాస్త్ర ఆచార్యులు ఆచార్య అందె సత్యం మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం ద్వారా ప్రపంచంలోని అనేక దేశాల జిడిపి ఉత్పాదికత ఘననియగా పెరిగింది ఇది పూర్తిగా శాస్త్రీయ ఆవిష్కరణ ఫలితమని వివరించారు.వక్తులు మర్రి యాదవ రెడ్డి,డాక్టర్ సుదర్శన్ రెడ్డి, ఆచార్య కృష్ణానంద్,ఆచార్య లక్ష్మారెడ్డిలు సందేశాలు ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి బిక్షపతి గత సంవత్సర కాల కార్యకలాపాల నివేదికను,పరికిపండ్ల వేణు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలోని 14 మండలాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు వివిధ మండలాల నుండి వచ్చిన ప్రతినిధులు వారి మండలాల కార్యక్రమాల నివేదికలను ప్రవేశపెట్టారు.ప్రధాన కార్యదర్శి, కోశాధికారి నివేదికలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సదస్సులో ఈ క్రింది తీర్మానాలు చేశారు.మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని చేయాలి, యునెస్కో గుర్తించిన వారసత్వ సంపద అయినటువంటి రామప్ప దేవాలయం ముందు ముందు రోజుల్లో కూలిపోయే అవకాశముంటుంది మరియు పర్యావరణం దెబ్బతిని అక్కడ అడవి జీవరాసులు,వన సంపద ధ్వంసం అయ్యే అవకాశం ఉంది కావున పీవీ నరసింహారావు ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను వెంటనే నిలిపివేయాలి.ధర్మసాగర్ ఇనుపరాతిగట్టు అటవీ ప్రాంతాన్ని రిజర్వ్ ప్రాజెక్టుగా ప్రకటించాలి. రాంపూర్ డంప్ యార్డ్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.కూన మొగిలి,మైస ఎర్రన్న,బొరిశెట్టి వెంకటేశ్వర్లు లు ఆలపించిన చైతన్య గీతాలు ఆహుతులను ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు శ్రీనాథ్,ఆచార్య ఆంజనేయులు, డాక్టర్ రాములు,ఉమామహేశ్వరరావు, శ్రవణ్ కుమార్,ధర్మ ప్రకాష్, ప్రభాకరాచారి, శ్రీనివాస్,అశోక్, సుమలత,వందన,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలుడికి పాలు పెరుగు తేనె చక్కర పండ్ల రసాలతో పంచామృతాభిషేకాలు...



**-శోభాయమానంగా స్వర్ణగిరి శ్రీనివాసుడు నిత్య కళ్యాణం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం రోజు రోహిణి నక్షత్రాన్ని పురస్కరించు కొని శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి ఉదయం పాలు , పెరుగు , తేనె , చక్కర , పండ్ల రసాలు , పసుపు , కుంకుమ చందనాదులతో నవ కలశ పూర్వక పంచామృతాభిషేకాలను ఆలయ అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈరోజు ఉదయం 10:30 లకు శ్రీవారి కళ్యాణ మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు ఇట్టి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం సహస్ర దీపకాంతుల మధ్య ఉయ్యాలలో ఆసీనులై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

# లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు,నమ్మిండ్ల శ్రీను



**హానుమకొండ సెప్టెంబర్ 14(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మహాత్మా గాంధీ జీవితం, సిద్ధాంతాలు, మార్గదర్శనాన్ని ప్రస్తుత తరానికి పరిచయం చేసేందుకు చేపట్టిన లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన కు సంబంధించిన పోస్టర్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ నుండి వచ్చిన నిర్వాహకులు, అక్టోబర్10,11,12, 13 తేదీలలో హైదరాబాద్ స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్యే నాగరాజు ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహాత్ముడు చూపిన శాంతి, అహింస,స్వదేశీ మార్గాలు ఆదివారం రోజున సమాజానికి ఎంతో అవసరం. గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరవేయడానికి ఇలాంటి కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి.లక్ష గాంధీజీల విగ్రహాల ప్రదర్శన అనేది ఒక సాంస్కృతిక,సమాజ మార్పు కాంక్షతో కూడిన విప్లవాత్మక ఆలోచన గాంధీజీ బాపూ చూపిన మార్గంలో శాంతి,అహింస మార్గంలో ప్రజలందరూ నడుచుకోవాలని కోరుతూ అక్టోబర్ 10,11,12,13 తేదీలలో హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శనకు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హానుమకొండ సెప్టెంబర్ 14(మనవార్త ప్రతినిధి ):**మహాత్మా గాంధీ జీవితం, సిద్ధాంతాలు,మార్గదర్శనాన్ని ప్రస్తుత తరానికి పరిచయం చేసేందుకు చేపట్టిన లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన కు సంబంధించిన పోస్టర్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ నుండి వచ్చిన నిర్వాహకులు,అక్టోబర్ 10,11,12, 13 తేదీలలో హైదరాబాద్ ల్బ్ స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఎమ్మెల్యేని ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్ముడు చూపిన శాంతి,అహింస,స్వదేశీ మార్గాలు ఆదివారం సమాజానికి ఎంతో అవసరం.గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరవేయడానికి ఇలాంటి కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి.లక్ష గాంధీజీల విగ్రహాల ప్రదర్శన అనేది ఒక సాంస్కృతిక,సమాజ మార్పు కాంక్షతో కూడిన విప్లవాత్మక ఆలోచన.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్,యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసి సాయిచంద్,యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, హనుమకొండ అధ్యక్షులు సాగర్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ సంజయ్ రెడ్డి,నాయకులు రాజకుమార్,ప్రశాంత్,సతీష్ అరుణ్,సంతోష్,దొరబాబు,సతీష్,సోమేశ్ తదితరులు ఉన్నారు.

# గ్రూప్-1పై కేటీఆర్ వ్యాఖ్యలు :ఎంపీ చామల స్ట్రాంగ్ కౌంటర్...



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గ్రూప్-1 పరీక్షలపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. గ్రూప్-1 ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాకూడదని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పరీక్షల్లో 563 అభ్యర్థుల దగ్గర రూ. 3కోట్ల లెక్కన తీసుకొని ప్రభుత్వం వాళ్లను ఎంపిక చేసిందని అబద్ధాలు చెబు తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిరుద్యోగుల కోసం సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తల్లి దండ్రులు , పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. న్యాయనిపుణుల సలహాలు తీసుకుని , ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డంకులు రావద్దన్న సదుద్దేశంతో గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని గుర్తుచేశారు. 563 మంది అభ్యర్థుల తల్లిదండ్రులందరికీ మూడు కోట్లు పెట్టే స్థోమత ఉంటుందా..? అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ కి ఓటేయని ప్రజలు బాధపడుతూ ఉండాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాజకీయ ప్రయోజనం తప్ప ప్రజల మీద బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశం తో ప్రభుత్వంపై కేటీఆర్ నిందలు వేస్తున్నారని ఎంపీ చామల ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేటీఆర్ కి..గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థుల తల్లిదండ్రులు మీడియా ముందుకొచ్చి బుద్ధి చెప్పాలని అన్నారు. నిన్న శనివారం కేటీఆర్ మాట్లాడిన మాటల్లో.. ప్రజలకు నిజం తెలియాలంటే 563 గ్రూపు-1 అభ్యర్థుల తల్లిదండ్రులు స్పందించాలని ఆయన కోరారు. ఇవాళ ఆదివారం తాను మాట్లాడిన తర్వాత తక్షణమే వారెక్కడుంటే అక్కడ నుంచి వీడియోలు చెయ్యాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. తమ ఆర్థిక స్థోమతను వీడియోలో వివరించాలని కోరారు. ఇది పార్టీ సమస్య కాదని..మన బిడ్డల సమస్యని స్పష్టం చేశారు. రోడ్డు మీదికి రావాలి..ప్రెస్‌మీట్‌లు పెట్టాలని సూచించారు. లేని సమస్యను సృష్టిస్తున్న కేటీఆర్‌ను చెప్పు దెబ్బలు కొట్టాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఎండి గౌస్



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 14( మన వార్తా ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షుడిగా ఎండి గౌస్ ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులుగా ప్రతాప్, విజయరాణి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, సహాయ కార్యదర్శి యాదగిరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుష్పవేని, ప్రచార కార్యదర్శిగా శ్రీరాములు, కోశాధికారిగా వెంకటరాములు, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఎన్నికల అధికారిగా శ్యాంసుందర్ వ్యవహరించగా అబ్జర్వర్ గా సత్యనారాయణ ఎన్నికలను పరిశీలించారు, ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ఎండి గౌస్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతానని, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జగదీష్ చంద్ర, పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్ లో చేర్చాలి



**కరీంనగర్,సెప్టెంబర్,14( మన వార్త ప్రతినిధి):** బీసీల బావాజాలాన్ని గ్రామ గ్రామాన గడపగడపకు తీసుకువెళ్తామన్నామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు , సబ్బని వెంకట్ అన్నారు.ఆదివారం కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు, విశిష్ట అతిధి గా సబ్బని వెంకట్ హాజరై.బీసీ లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో నేడు బీసీ రాజ్యాధికార సభ కోసం సమావేశం ఏర్పాటు చేశామని దీని ముఖ్యదేశం గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇకనైనా మేల్కొని బీసీలు నష్టపోకుండా వారి హక్కులను సాధించే దిశగా పోరాటం చేయాలని సూచించారు. ఆత్మన్యూనత భావాన్ని వదిలి చైతన్యంతో పోరాడావలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పటికే బీసీలలో చైతన్యం నింపడం కోసం వివిధ పుస్తకాలు ఆర్టికల్స్ ను రాసినట్టు గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామ గ్రామాన గడపగడపన బీసీ బావాజాలాన్ని తీసుకువెళ్లినట్టు తెలిపారు.గతంలో హైదరాబాదులో తాజ్ కృష్ణ హోటల్లో బీసీలందరూ కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వానికి కులగణన చేయాల్సిందిగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చినదని గుర్తు చేశారు.అదేవిధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు పోరాటం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. సబ్బని వెంకట్ మాట్లాడుతూ ఒక వ్యక్తికి పార్టీ అధ్యక్ష పదవి , లేదా ముఖ్యమంత్రి పదవి వస్తే బీసీలందరికీ న్యాయం జరగదని , మారుమూల పల్లె లో ఒక బీసీ నాయకుడికి కూడా పదవులు లభిస్తేనే న్యాయం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా 42శాతం రిజర్వేషన్ అంశం రాజ్యాంగంలో 9 వ షెడ్యూలులో చేరిస్తేనే పార్టీలను , ప్రభుత్వాన్ని నమ్మగలం అని చెప్పారు. కేటీఆర్ తన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఒక బీసీ కి ఇచ్చి బీసీ సభలు పెడితే బాగుంటుందని చురకలు అంటించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, సబ్బని వెంకట్ తో పాటు బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం,ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, కరీంనగర్ జిల్లా బిసిఐఎఫ్ నాయకులు ఇప్పనపెల్లి సాంబాన్ మాజీ జెడ్పీటీసీ చొప్పదండి తో పాటు బిసి మేధావులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీ హరి ఆకస్మిక మరణం చాలా బాధాకరం



**–కోహెడ మండలం మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్..**

**మన వార్త రిపోర్టర్, కోహెడ సెప్టెంబర్ 15**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామ ముద్దుబిడ్డ బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి ఏ ఐజీ ఆస్పత్రిలో హైదరాబాదులోని గచ్చిబౌలిలో మరణించగా కోహెడ మండల్ మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ బి ఆర్ఎస్ నాయకులుబి రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి గారిభౌతికాయానికి ఘన నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండల రాజకీయ ఉద్దండులు ప్రజాప్రతినిదిగా సర్పంచ్,ఎంపిటిసి, జెడ్పిటిసి పిఎసిఎస్ చైర్మన్, కెడిసిసి వరకు పదవులు అలంకరించిన వ్యక్తి మండలం నుండి రాష్ట్రస్థాయి వరకు ఎదిగిన నాయకుడు మన మండలంలో పాత ఇందుర్తి నియోజకవర్గంలో ఊరూరా పేరు పెట్టి పిలిచే స్థాయి కలిగిన వ్యక్తి జాతీయ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసిన లీడర్ పిలువగానే ఏ చిన్న కార్యక్రమానికైన వచ్చి కలిసిపోయే జన హృదయ నేత పెద్దలు కర్ర శ్రీహరి ఆకస్మిక మరణం చాలా బాధాకరం,మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కోహెడ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య, మాజీ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్,మాజీ వైస్ ఎంపీపీ తడుకల రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, ఎండి రహీం మండల యూత్ అధ్యక్షులు జాలిగం శంకర్,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట పట్టణ కేంద్రం లో మిలాద్-ఉన్-నబీ శాంతియుత ర్యాలీ



**చేగుంట సెప్టెంబర్ 14,( మన వార్తా ప్రతినిధి)**
చేగుంట పట్టణ కేంద్రంలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆదివారం మిలాద్-ఉన్-నబీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. జామే మస్జిద్ నుండి చేగుంట బస్సు స్టాండ్ , హై స్కూల్ , వివిధ వీధుల నుండి అమద్ మర్హబా నినాదాలు పలుకుతూ తిరిగి జామ మస్జిద్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా జామే మస్జిద్ మౌలానా మొహమ్మద్ అన్వర్ ఉల్ హాక్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త 1500 సంవత్సరాల జన్మదినని పురస్కరించుకొని ప్రవక్త చెప్పిన ఖురాన్ వ్యాఖ్యలను మతసామరస్యంతో అందరూ అనుసరించాలని పేర్కొన్నారు. ఐదు పూటల నమాజ్ పాటించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు సహనం శాంతి ప్రేమ విధానాలు అనుసరించి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వాహణ కొరకు సహకరించిన పోలీసులకు , మునిసిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ ర్యాలీలో సదర్ షకీల్ , రహీముద్దీన్ ,ఇమామ్ అన్వర్ సాబ్ , జలీల్ , ఆరిఫ్ , హనీఫ్ , అలీ,యువకులు , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో గౌడ యువత ఎన్నిక..



**జమ్మికుంట, సెప్టెంబర్,14( మన వార్త ప్రతినిధి):**
ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి సంబంధించిన గౌడ కుల యువకులు తమ యూనిటీ నీ మరియు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు కోసం చెల్పూర్ గ్రామ ఎల్లమ్మ ఆలయం వద్ద ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా పంజాల గణేష్,ఉపాధ్యక్షుడిగా మోడెమ్ శివ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి గా పంజాల అరవింద్, కోశాధికారిగా పంజాల శివ కుమార్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా గుడెల్లి రమేష్ మరియు నగునూరి అనిల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విజ్ఞానమేలలో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థి ప్రతిభ




**జమ్మికుంట, సెప్టెంబర్ 14( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర స్థాయి విజ్ఞానమేల లో జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థి సత్తాచాటారు. ఈనెల 12,13, 14వ తేదీల్లో కామారెడ్డిలో జరిగిన శ్రీ సరస్వతీ విద్యాపీఠ రాష్ట్రస్థాయి విజ్ఞానమేలలో జమ్మికుంట శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని సుకాషి వ్యోమిక 6వ తరగతి బాలవర్గ ( అండర్ 14) సోలార్ ఎనర్జీ విభాగంలో ద్వితీయ బహుమతిని గెలుపొందారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బహుమతినిప్రదానం చేశారు. విద్యార్థినిని మరియు శిక్షకులు (ఆచారి) సౌందర్య మాతాజీని పాఠశాల ప్రబంధకారిణి, సమితి సభ్యులు, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్య బృందం అభినందించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ రమణారెడ్డి



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 14 (మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని బాధిత కుటుంబాలను మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి ఆదివారం పరామర్శించారు. వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన సొల్లు కరుణాకర్ తండ్రి సొల్లు బాలయ్య,సోమారంపేట గ్రామానికి చెందిన నర్సింగోజు శ్రీనివాస్ తండ్రి నర్సింగోజు రామస్వామి,గొల్లపెల్లి గ్రామానికి చెందిన సురు బిరయ్య,తిరుపతి తండ్రి సురు మల్లయ్య మృతి చెందగా,రమణారెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మామిడ్ల కనకరాజు,భాగ్యరెడ్డి,లవ్ రెడ్డి,సొల్లు ప్రశాంత్,సొల్లు కిష్టస్వామి,బత్తినీ లక్ష్మణ్,చంద్రమౌళి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది



**–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....**

**వేములవాడ సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి)** మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాన్ పేర్కొన్నారు..వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు.. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు. అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్దపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లో, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఎర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 20084 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు. 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.. ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వర్ తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికీ ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

## చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి



**– బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్....**

**వేములవాడ సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి)**
విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని, చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు. అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. 600-800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి, వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతూ%ౌ% విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణారి, సిర్రం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, మైలారం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజశేఖర్, డాక్టర్ వెంకన్న, కీసర యశ్వంత్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, హరీష్ గౌడ్, తడక రాజు, ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సింధూరం చెరిపిన దేశంతో క్రికెటా...?



**–వహల్గావ్ రక్త దాడులు మరిచారామోడీజీ..**
**–పాకిస్తాన్ తో క్రికెట్ ఆట మనకొద్దు..**
**–శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ డిమాండ్.**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**
దుబాయ్ కేంద్రంగా జరుగుతున్న ఆసియా క్రికెట్ కప్ లో భాగంగా భారత్ - పాకిస్తాన్ దేశాల మధ్య క్రికెట్ ఆడటం సిగ్గుమాలిన చర్య అని , భారతదేశ మహిళల సింధూరం చెరిపిన దేశంతో క్రికెట్ ఆడటం అన్యాయమని , పహల్గామ్ రక్త దాడులు మరిచారా..? మోడీజీ అంటూ పాకిస్తాన్ తో క్రికెట్ ఆడవద్దని శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ విమర్శించారు. ఉద్దన్ థాకరే ఆదేశాల మేరకు వెంకటేష్ మార్గదర్శకలతో ఆదివారం రోజున భువనగిరి పట్టణ స్థానిక బాబు జడ్జీవన్ రాయ్ ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ భారతదేశంలో అడుగడుగునా దేశ భక్తులను బాంబులతో భయపెడుతున్న పాకిస్తాన్ తో క్రికెట్ ఆడటం మనదేశంలోని మహిళలను క్రీడాకారులను అవమానించడం అని అమిత్ షా కొడుకు కోసం , ఆర్థిక లావాదేవీల కోసం దేశాన్ని దేశ గౌరవాన్ని పణంగా పెడుతున్నారని జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాదులు ఏప్రిల్ 22న వందలాది మంది మహిళల సింధూరాన్ని చెరిపిన దేశంతో క్రికెట్ ఆడడం అవసరమా..? ఈ మ్యాచ్ ని బహిష్కరణ చేయాలని పూస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నమిలే శేఖర్ , బసంతి , జ్ఞానేశ్వర్ , నల్లమాస స్వామి , యాదమ్మ , శివ , నర్సింహ్మా , కసరబోయిన భూపాల్ యాదవ్ , వెంకటేష్ , వంగరి కిషన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట సొసైటీ చైర్మన్ రఘురాములుగుప్తా ను సన్మానించిన
# జిల్లా టిఎన్జీవో మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు



**చేగుంట సెప్టెంబర్ 14( మన వార్తా ప్రతినిధి)** చేగుంట మండల సీనియర్ జర్నలిస్టు, మాజీ సొసైటీ చైర్మన్, సొసైటీ సీనియర్ సభ్యులు అయిత రఘురాములు మరోసారి నూతనంగా రాష్ట్ర ప్రభుత్వము చేగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ గా నియామకము చేసిన సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ మెంబర్, పూర్వ మెదక్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్,మెదక్ జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షులు మేడిశెట్టి శ్యామ్ రావు, రఘురాములు గుప్తా ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడిశెట్టి శ్యామ్ రావు మాట్లాడుతూ చైర్మన్ గా రెండవసారి నియామకమైన అయిత రఘురాములు సామాజిక బాధ్యతలు పెరిగిన సందర్భంలో రైతులకు,ప్రజలకు మరింత సేవ చేయాలని మరియు సంఘాన్ని అభివృద్ధి చేసి లాభాల బాటలో నడిపి ముఖ్యంగా రైతు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజా గౌడ్, జనార్ధన్ గౌడ్,వంజరి శ్రీనివాస్ ,సుధాకర్, దివాకర్, రామలింగం ఇతరులు పాల్గొన్నారు.


# సరైన నిద్రలేకుంటే ఏమవుతుంది?



**-లండన్ పరిశోధనలో షాకింగ్ నిజాలు..**

నిద్రలేమి ప్రభావం మెదడు పనితీరుపై కూడా ఉంటుందని పరిశోధకులంటున్నారు. ప్రతిరోజూ మెదడులో కొన్ని వ్యర్థ కణాలు పెరుగుతాయని, నిద్రపోయినప్పుడు అవి తొలగిపోతాయని ప్రొఫెసర్ షేన్ ఓమారా పేర్కొన్నారు. ఈ రోజుల్లో చాలా మందిలో నిద్ర కరువైపోయింది. రకకాల సమస్యల కారణంగా నిద్రలేమి సమస్యతు కొట్టుమిట్టాడుతున్నారు. శరవేగంగా దూసుకెళుతున్న నేటి తరంలో నిద్రపై శ్రద్ధ తగ్గుతోంది. రాత్రిపూట తక్కువ నిద్ర పోవడంతో దాని ప్రభావం ఉద్యోగంపై, చదువులపై తీవ్రంగా ఉంటోంది. జీవగడియారం సరిగా నడవడానికి నిద్ర ఎంత ముఖ్యమో తెలుసా? శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే కనీసం 8 గంటలు నిద్ర అవసరమని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచస్థాయి ఆరోగ్య సంస్థలు కూడా 8 గంటలు నిద్రపోవాలని సూచిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని వయస్సుల వారికి వివిధ రకాల వ్యాధులు ఎలా వస్తాయో చూస్తే.. ఎక్కువ నిద్ర, తక్కువ నిద్ర రెండూ ఆరోగ్యానికి మంచివి కావని పలు అధ్యయనాల్లో తేలింది. 6 గంటల కంటే తక్కువగా నిద్రపోవడాన్ని తక్కువ నిద్ర అంటారు. పది గంటల కన్నా ఎక్కువ నిద్రపోవడాన్ని ఎక్కువ నిద్ర అంటారు. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివి కావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అప్పుడే పుట్టిన పిల్లలు 18 గంటలు నిద్ర పోవాలని, చిన్న పిల్లలు 11 గంటలు నిద్రపోవాలని, టీనేజిలో ఉండే వారు 10 గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్రలేమికి కారణం అనారోగ్యమని చెప్పడం కష్టమని, కానీ నిద్రలేమి, అనారోగ్యం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని లండన్‌లో ట్రినిటీ కాలేజ్ ప్రొఫెసర్ షేన్ ఓమారా తెలిపారు. లండన్‌లో నిర్వహించిన పరిశోధనలలో పలు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిద్రలేమి సమస్య శరీరంపై అనేక రకాలుగా ప్రభావం చూపుతుంది. నిద్రలేమిపై అనేక పరిశోధనలు చేశారు పరిశోధకులు. ఇటీవల నిద్రలేమికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 153 అధ్యయనాల్లో 50 లక్షల మందికి పైగా పాల్గొన్నారు.నిద్రలేమితో రక్తంలో గ్లూకోస్ స్థాయిని నియంత్రించే సామర్థ్యం కూడా దెబ్బతింటుందని, నిద్రలేమి రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని, అంతేకాకుండా తొందరగా ఇన్ఫెక్షన్లు సోకే అవకాశముటుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఏడు గంటల కన్నా ఎక్కువ నిద్ర పోయేవారికన్నా, తక్కువ నిద్రపోయేవారికి జలుబు త్వరగా వస్తుందని ఓ అధ్యయనంలో తేలింది. నిద్రలేమి ప్రభావం మెదడు పనితీరుపై కూడా ఉంటుందని పరిశోధకులంటున్నారు. ప్రతిరోజూ మెదడులో కొన్ని వ్యర్థ కణాలు పెరుగుతాయని, నిద్రపోయినప్పుడు అవి తొలగిపోతాయని ప్రొఫెసర్ షేన్ ఓమారా పేర్కొన్నారు. అందుకే సరిపడ నిద్రలేకపోతే ఆ వ్యర్థ కణాలు మెదడులో పేరుకుపోతాయని, ఆ పరిస్థితి అలానే కొనసాగితే మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు.

# బీరకాయ తినమంటే బోర్ అనుకుంటున్నారా..?



ఆకుకూరలతో పాటు కూరగాయలు ఎల్లప్పుడూ మనకు ప్రయోజనకరంగా పనిచేస్తాయి. అందుకే నిపుణులు సమతుల్య, పోషకమైన ఆహారం తినమని ప్రజలకు సలహా ఇస్తున్నారు. మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన కూరగాయలు చాలా ఉన్నాయి. వాటిలో బీరకాయ ఒకటి. ఇది ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సెలీనియం అధికంగా ఉండే తక్కువ కేలరీల కూరగాయ. ఇది ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను అందిస్తుంది. బీరకాయలో కొవ్వు, కొలెస్ట్రాల్ , కేలరీలు తక్కువ మోతాదులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి బీరకాయ ఎంతో మేలు చేస్తుంది. బీరకాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి బాగా ఉపకరిస్తుంది. శరీరానికి కావాల్సిన విటమిన్లు, మినరల్స్ ఎన్నో బీరకాయల్లో సమృద్ధిగా ఉంటాయి. బీరకాయను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది. సెల్యులోజ్ మలబద్ధకాన్ని నివారించటంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి, జింక్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, థియామిన్ వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి బీరకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయకారిగా పనిచేయటం వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుంది. తద్వారా అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కంటి ఆరోగ్యాన్ని రక్షించే బీటా కెరోటిన్ బీరకాయలో సమృద్ధిగా లభిస్తుంది. ఆకలి నియంత్రణలో ఉంచుతుంది. కామెర్ల సమస్యకు బీరకాయను ఆహారంగా తీసుకోవటం వల్ల మేలు కలుగుతుంది. బీరకాయల్లో శరీరానికి కావల్సిన పెప్టైడ్స్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది లివర్‌ను శుభ్ర పరుస్తాయి. ఇందులో ఉండే ఐరన్ రక్తహీనత సమస్యను నివారిస్తుంది. బీరకాయ తినటం వల్ల శరీరంలో అమ్లత్వాన్ని తగ్గించి.. వేడిని తొలగిస్తుంది. మూత్రవిసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. అల్సర్ల సమస్య ఉన్నవారు బీరకాయను ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. చర్మ సౌందర్యాన్ని మెరుగుపరచటంలోనూ బీరకాయ బెస్ట్ మెడిసిన్‌లా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# కాళ్లలో ఇలా ఉంటే గుండెపోటు ముప్పు ఉన్నట్టే..!



గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని బట్టి ముందుగానే అప్రమత్తం అవ్వాలని చెబుతున్నారు. ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కాళ్లల్లో కనిపించే కొన్ని సింప్టమ్స్ గుండెపోటు ముప్పును గుర్తు చేస్తాయని చెబుతున్నారు. గుండె, మెదడులోని ధమనులు మూసుకుపోవడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. ఇది ఇటీవలి కాలంలో అందరికీ తెలిసిన అంశం. కానీ, కాళ్ళతో సహా శరీరంలోని ఇతర భాగాల ధమనులలో మూసుకుపోవడం వల్ల కూడా గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా కాళ్ళ ధమనులలో మూసుకుపోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని బట్టి ముందుగానే అప్రమత్తం అవ్వాలని చెబుతున్నారు. ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కాళ్లల్లో కనిపించే కొన్ని సింప్టమ్స్ గుండెపోటు ముప్పును గుర్తు చేస్తాయని చెబుతున్నారు. గుండెపోటును ముందుగా హెచ్చరించే సంకేతాలు.. మొట్ట మొదటిది కాళ్ల వాపులు. ఎక్కువ సేపు కూర్చుని ఉన్నా, నిలబడినా శరీరంలో ఉన్న నీరంతా పాదాలకు చేరుకుంటుంది. ఫలితంగా అక్కడ వాపులు ఎక్కువగా కనబడేందుకు అవకాశం ఉంటుంది. ఎప్పుడైతే గుండె సరైన విధంగా పని చేయదో అప్పుడు పంపింగ్ సరిగ్గా జరగదు. ఫలితంగా శరీరంలో ఉన్న ఫ్లూయిడ్ అంతా చర్మం కిందకు వచ్చి చేరుకుంటుంది. ఇదే క్రమంగా వాపులకు దారి తీస్తుంది. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండెతో పాటు కాళ్లలో కూడా అడ్డంకులు వస్తాయి. దీనిని పరిధీయ ధమని వ్యాధి అంటారు. నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదం ఉంటుంది. నడిచేటప్పుడు కాళ్ల కండరాల్లో నొప్పి వస్తుంది. విశ్రాంతి తీసుకుంటే ఆ నొప్పి తగ్గుతుంది. కాళ్లలో తిమ్మిరి లేదా జలదరింపు అనుభవం కలుగుతుంది. పాదాల రంగు మారి చల్లగా అనిపిస్తాయి. గాయాలు, గీతలు త్వరగా నయం కావు. కాళ్లపై జుట్టు రాలిపోతుంది. చర్మం పొడిగా మెరుస్తూ కనిపిస్తుంది. గోర్లు నెమ్మదిగా పెరిగి, పెళుసుగా మారతాయి. ఈ లక్షణాలు గమనిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం అవసరం. ఈ రకమైన నొప్పి సాధారణంగా దూడలు, తొడలు, తుంటితో సహా శరీరం దిగువ భాగంలో సంభవిస్తుంది. ఈ నొప్పి నడుస్తున్నప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు, వ్యాయామం చేస్తున్నప్పుడు సంభవిస్తుంది. ఇది విశ్రాంతి తీసుకున్నప్పుడు తగ్గుతుంది.

# జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఇళ్ల డిమాండ్‌కు ఊతం




వివిధ రకాల ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుతుందని, పండుగ సీజన్‌లో నివాస ఇళ్లకు డిమాండ్ పెరుగుతుందని ప్రముఖ రియల్టర్ల సంస్థ క్రెడాయ్ తెలిపింది. ముఖ్యంగా జీఎస్టీ పన్ను రేట్లను తగ్గించడం వల్ల నిర్మాణ రంగంలో కీలకమైన పరికరాలు, ఇళ్ల నిర్మాణంలో వాడే సామగ్రి ఖర్చు తగ్గుతుంది. పండుగ సీజన్ సమయంలో తీసుకున్న ఈ నిర్ణయంతో సెంటిమెంట్ మరింత ఊపందుకునే అవకాశం ఉందని క్రెడాయ్ చైర్మన్ బొమన్ ఇరానీ అన్నారు. ఈ ఏడాది యూనియన్ బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు తోడు, ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించడం, తాజా జీఎస్టీ శ్లాబుల తగ్గింపు వంటి వరుస పాజిటివ్ పరిణామాలు నివాస ఇళ్ల విభాగంలో గిరాకీకి దోహదపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో ఇళ్ల విక్రయాలు పెరిగినప్పటికీ, ఎక్కువ సంఖ్యలో అమ్మకాలు జరగలేదు. ప్రభుత్వ తాజా నిర్ణయాలు ఇందుకు మద్దతిస్తాయని, డిమాండ్ పెరిగి ఎక్కువ ఇళ్లను విక్రయించే అవకాశం ఏర్పడుతుందని క్రెడాయ్ అధ్యక్షుడు శేఖర్ పటేల్ అభిప్రాయపడ్డారు. సింగపూర్ వేదికగా జరిగిన వార్షిక సదస్సు సందర్భంగా మరోసారి క్రెడాయ్ కీలక ప్రతిపాదనను వ్యక్తం చేసింది. ఇప్పుడున్న మార్కెట్‌ను పరిగణలోకి తీసుకుని నివాస ఇళ్ల నిర్వచనంలో ప్రభుత్వం మార్పులు చేయాలని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న సరసమైన ఇళ్ల పరిమితి రూ. 45 లక్షలను పెంచాలని కోరింది. ఎందుకంటే, సరసమైన ఇళ్లపై ప్రస్తుతం 1 శాతం జీఎస్టీ ఉంది. ఆపైన ఇళ్లకు 5 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. పరిమితి పెంచడం వల్ల ఎక్కువమంది ఇళ్లను కొనుగోలు చేసే వీలుంటుందని క్రెడాయ్ వెల్లడించింది.

# ఆగష్టులో స్వల్పంగాపెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం



దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగింది. శుక్రవారం విడుదల చేసిన గణాంకా, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, ఆగస్టులో రిటైల్ ద్రవ్యోల్బణం 2.07 శాతంగా నమోదైంది. అంతకుముందు నెలలో ఇది 1.61 శాతంగా ఉంది. గతేడాది ఆగష్టులో 3.65 శాతంగా ఉంది. అయితే, ఇప్పటికీ రిటైల్ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) లక్ష్యం పరిధిలోనే ఉంది. సమీక్షించిన నెలలో అధిక ద్రవ్యోల్బణానికి ప్రధానంగా కూరగాయలు, మాంసం, చేపల ధరలు పెరగడమే కారణం. వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) ద్రవ్యోల్బణంలో కీలకమైన ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం -0.69 శాతంగా ఉంది. అంతకుముందు జూలైతో పోలిస్తే ఇది 107 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఇదే సమయంలో గ్రామీణ ద్రవ్యోల్బణం జూలైలో 1.18 శాతం నుంచి 1.69 శాతానికి, పట్టణ ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.47 శాతానికి పెరిగింది, అంతకుముందు జూలైలో ఇది 2.10 శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో స్వల్పంగా మెరుగుపడి ఆగస్టులో -0.70 శాతానికి చేరుకుంది. అంతకుముందు జూలైలో ఇది -1.74 శాతంగా నమోదైంది. పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఆగస్టులో -0.58 శాతానికి స్వల్పంగా పెరిగింది. ఆగష్టులో కూరగాయల ధరలు 15.92 శాతం తగ్గాయి. గత నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవడంతో ఆహార ధరలు పెరిగాయి. సెప్టెంబర్లోనూ అవే పరిస్థితులు ఉంటాయనే అంచనాల మధ్య వరి, పత్తి, సోయాబీన్, పప్పుధాన్యాల వంటి పంటలు దెబ్బతినవచ్చు.

# మంచి సినిమాలు చేస్తే చూడరు



రీసెంట్‌గా ఓ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ను 'టిల్లు స్క్వేర్‌లో మిమ్మల్ని చూసి జీర్ణించుకోలేకపోయాను' అని అభిమాని అనగా.. 'చూసిన తర్వాత జీర్ణించుకోకపోవడానికి ఏముంది. అయినా మీరు రీసెంట్‌గా వచ్చిన పరదా సినిమా చూశారా.. చూడలేదు. టిల్లు లాంటి సినిమాలు జీర్ణించుకోలేకపోయాము, తట్టుకోలేకపోయాము అంటున్నారు.. పరదా లాంటి మంచి సినిమాలు చేస్తే చూడరు. ఆ సినిమా కూడా చూసుంటే సంతోషించేవారు కదా.. మీరు చూడకపోవడం వల్లే పరదా సినిమా సక్సెస్ కాలేదు' అంటూ తెలిపింది అనుపమ. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'పరదా'. ప్రణీత్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న థియేటర్స్‌లోకి వచ్చి మిక్సిడ్ టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండా సడెన్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోస్ సొంతం చేసుకోగా.. ఈ రోజు నుంచి తెలుగుతో పాటు మలయాళంలోకి అందుబాటులోకి తీసుకొచ్చింది.

# అమరన్ హీరోది పెద్ద సాహసమే



తెలుగులో అంతకు ముందు ఏమో కానీ అమరన్ రూపంలో సాలిడ్ బ్లాక్ బస్టర్ పడ్డాక శివ కార్తికేయన్ కు ఇక్కడ కూడా మార్కెట్ ఏర్పడింది. అందుకే పెద్దగా హైప్ లేకపోయినా మదరాసిని మంచి రేట్లకే అమ్మారు. సినిమా ఫ్లాప్ కావడం వేరే విషయం. ఏడాది గ్యాప్ తీసుకుని మూవీ చేస్తే ఇలాంటి ఫలితం దక్కడం పట్ల ఫ్యాన్స్ అసంతృప్తితో ఉన్నారు. ఇతని కొత్త చిత్రం పరాశక్తి జనవరి 14 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ మేరకు నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటన ఇచ్చింది. అయితే కోలీవుడ్ లో ఈ అనౌన్స్ మెంట్ గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఎందుకంటే పండగ బరిలో విజయ్ జన నాయగన్ ఉంది కాబట్టి.పొలిటికల్ ఎంట్రీకి ముందు విజయ్ చివరి సినిమాగా ప్రచారంలో ఉన్న జన నాయగన్ మీద విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి. అందుకే తనతో క్లాష్ వద్దు లెమ్మని సూర్య, విక్రమ్ లాంటి హీరోలు పోటీకి దిగే రిస్క్ చేయడం లేదు. కానీ శివ కార్తికేయన్ మాత్రం సై అంటూ సవాల్ విసరడం తమిళ సీమలో హాట్ టాపిక్ అయ్యింది. అధికార పార్టీ మీద విమర్శలు చేస్తున్న విజయ్ కు పోటీగా మరో సినిమా వస్తోందంటే ఉదయనిధి స్టాలిన్ చేతిలో ఉన్న రెడ్ జాయింట్ డిస్ట్రిబ్యూషన్ మద్దతు ఆటోమేటిక్ గా పరాశక్తికి వస్తుంది. దీంతో థియేటర్ల విషయంలో టెన్షన్ పడనక్కర్లేదని ట్రేడ్ పండితుల అంచనా. ముఖ్యమైన విషయం మరొకటి ఉంది. పరాశక్తికి తెలుగులోనూ డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే హీరోయిన్ శ్రీలీల, సుధా కొంగర దర్శకత్వం, పీరియాడిక్ సెటప్ లాంటి ఆకర్షణలు చాలా ఉన్నాయి. కానీ ఇక్కడ చిరంజీవి, ప్రభాస్, రవితేజ, నవీన్ పోలిశెట్టి, శర్వానంద్ లు పండగ బరిలో నువ్వా నేనాని తలపడబోతున్నారు.

## రాజకీయ రంగప్రవేశంపై నటుడు బ్రహ్మానందం క్లారిటీ



సీనియర్ ఎన్టీఆర్ నుంచి పవన్ కల్యాణ్ వరకు అనేక మంది సినిమా స్టార్లు రాజకీయాల్లోకి వచ్చారు. కొంతమంది రాణించారు.. మరికొంత మంది మనకు సెట్ కాదని భావించి వెనుదిరిగారు. ఈ క్రమంలోనే ఇండస్ట్రీ నుంచి మరొక కీలక నటుడు రాజకీయాల్లోకి రాబోతున్నారంటూ ఇటీవల వార్తలు విస్తృతం అయ్యాయి. హాస్య బ్రహ్మ, నటుడు బ్రహ్మానందం రాజకీయాల్లోకి రాబోతున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. 'నాకు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదు.. దాదాపు అన్ని జనరేషన్ల వాళ్లతో నటించాను.. నాలుగు జనరేషన్లతో కలిసి నటించాను.. ఇంతకంటే గొప్ప గౌరవం ఇంకేం ఉంటుంది. ఈ జీవితానికి ఇంకేం అవసరం లేదు' అని నటుడు బ్రహ్మానందం చెప్పుకొచ్చారు. కాగా, తెలుగు సహా అనేక భాషల్లో బ్రహ్మానందం నటించారు. మొత్తం 1250కి పైగా సినిమాలలో నటించి 2010లో గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కాడు. 2009లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ఇచ్చింది. ఉత్తమ హాస్య నటుడిగా ఐదు నంది పురస్కారాలు, ఒక ఫిల్మ్ ఫేర్ పురస్కారం, ఆరు సినీ మా అవార్డులు, మూడు సైమా పురస్కారాలు అందుకున్నారు.

# మంచు విష్ణు ఎమోషనల్ ట్వీట్



టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా నటించిన లేటెస్ట్ మూవీ 'మిరాయ్'. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో మంచు మనోజ్ , శ్రియా శరణ్ కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమాలో తేజ సజ్జా సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. 'మిరాయ్' మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో సెప్టెంబర్ 12న థియేటర్స్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. అయితే ఇందులో మంచు మనోజ్ మహావీర్ లామా పాత్రలో నటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈక్రమంలో.. తాజాగా, మనోజ్ తన తల్లితో సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా తెలుపుతూ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "మిరాయ్ విజయం మా అమ్మ అందరికంటే ఎక్కువ గర్వంగా ఫీల్ అయింది. దీన్ని సాధ్యం చేసినందుకు మీ అందరికీ ధన్యవాదాలు. నా చుట్టూ ఉన్న నా ప్రియమైన వారితో ఇలా సంతోషాన్ని పంచుకోవడం మరింత చిరస్మరణీయంగా ఉండిపోతుంది. ప్రతి సినిమా ప్రేమికుడికి మీరు చూపించే అపారమైన ప్రేమకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని రాసుకొచ్చాడు. అలాగే తల్లి ఆశీర్వాదం తీసుకున్న వీడియోను షేర్ చేశాడు. కాగా.. గత కొద్ది కాలంగా మంచు ఫ్యామిలీలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందుకే మనోజ్ అందరికీ దూరంగా తన భార్య పిల్లలతో ఉంటున్నాడు. చాలా రోజుల తర్వాత తన తల్లి 'మిరాయ్' విజయం తర్వాత కలిసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు మళ్లీ కలిసిపోవాలని కామెంట్లు చేస్తున్నారు.

## ఆసియాకప్ లో పాకిస్తాన్ పై

# భారత్ ఘనవిజయం



ఆసియా కప్ లో భారత్, పాకిస్తాన్ మ్యాచ్ అభిమానుల కోలాహలం మధ్య జరిగింది . ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ తొమ్మిది వికెట్ల నష్టానికి 127పరుగులు చేసింది. ఇందులో భారత బౌలర్లు రెచ్చిపోయారు. ఫాస్ట్ అలాగే స్పిన్ బౌలర్లు అదరగొట్టడంతో పాకిస్తాన్ తక్కువ పరుగులు మాత్రమే చేయగలిగింది. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీయగా%ౌ% బుమ్రా, అక్షర్ పటేల్ తలో రెండు వికెట్లు తీశారు. మరోసారి కుల్దీప్ యాదవ్ రెచ్చిపోయి బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. దీంతో పాకిస్తాన్.. కుదేలు అయింది. అయితే మ్యాచ్ చివరలో వచ్చిన షాహిన్ అఫ్రిది%ౌ% 16 బంతుల్లోనే 33 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సిక్సర్లు ఉండడం గమనార్హం. 200 కు పైగా స్ట్రైక్ రేట్ తో విరుచుకుపడ్డాడు. దీంతో ఆ మాత్రం స్కోర్ చేయగలిగింది పాకిస్తాన్.దీని తర్వాత 128 పరుగుల లక్ష్యంతో భారత జట్టు క్రీజ్ లోకి వచ్చింది.శుభ్ మన్ గిల్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా వచ్చారు. ఇందులో రెండో ఓవర్లో 10 పరుగుల దగ్గర గల్ మొదటగా అవుట్ అయ్యాడు. దాని తరువాత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బరిలోకి దిగాడు. అయితే నాలుగో ఓవర్లో 41 పరుగుల దగ్గర అభిషేక్ శర్మ తన వికెట్ ను కోల్పోయాడు. భారత బ్యాటర్లు వేగంగా పరుగులు చేస్తున్నా వికెట్లు కూడా అంతే వేగంగా కోల్పోవడం కొంత ఆందోళన కలిగించింది . అయితే ఇంకా చాలా మంది బ్యాటర్లు ఇంకా ఉండడం..టార్గెట్ చిన్నదే కావడ వల్లన భారత్ మ్యాచ్ ఈజీగానే గెలుస్తుందనే నమ్మకం తో మ్యాచ్ ముందుకు సాగింది. శివం దుబే 10 తో కలిసి ముందుకు సాగుతున్న ఇన్నింగ్స్ లో భారత్ కెప్టెన్ సూరత్ కుమార్ యాదవ్ 15.5 ఓవర్లలో సిక్స్ కొట్టి తన స్కోరును 47 కు చేరుకొవడంతో భారత్ విజయాన్ని సునాయాసంగా గెలుచుకుంది. భారత్ ఇన్నింగ్స్ లో అభిషేక్ శర్మ 31, గిల్ 10, తిలక్ వర్మ 31, సూర్య కుమార్ యాదవ్ 47,శివం దూబే 10 చేశారు. పాకిస్తాన్ బౌలర్లను భారత్ బ్యాట్స్మెన్ సునాయసంగా ఎదుర్కొన్నారు. చివరిగా సూర్య కుమార్ యాదవ్ కళ్ళు చెదిరే సిక్స్ తో భారత్15.5 ఓవర్లలో 131/3 పరుగులతో విజయాన్ని చేరుకుంది.




Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com